మరోసారి ఆశీర్వదించండి..

మరింత అభివృద్ధి చేస్తా

ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

మర్పల్లి, అక్టోబర్ 21 : కాంగ్రెస్పోళ్ల ఆరు గ్యారంటీలను నమ్మి మోసపోవద్దని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు. శనివారం మండల పరిధిలోని తిమ్మాపూర్, రావులపల్లి, కుడుగుంట, పెద్దాపూర్, గుర్రంగట్టు తండాలో మండల నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యేకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండాలను పంచాయతీలుగా గుర్తించి ఎస్టీలకు 10శాతం రిజర్వేషన్లు కల్పించిన ప్రభుత్వానికి మరోసారి సంపూర్ణ మద్దతు తెలిపి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. 60 ఏండ్లలో చేయని అభివృద్ధి.., తొమ్మిదేండ్లలో సీఎం కేసీఆర్ చేశారన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో రూ.400లకే సిలిండర్‌ను అందించడం, ఆసరా పింఛన్లు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి పథకాలను రెట్టింపు చేయడం, మహిళలకు రూ. 3వేల భృతి, తెల్ల రేషన్ కార్డు ఉండి అర్హులైన వారికి ప్రభుత్వమే బీమా ప్రిమియాన్ని చెల్లించి ఆ కుటుంబానికి కేసీఆర్ బీమాతో దీమాగా ఉండేందుకు పథకాన్ని సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టారని అన్నారు. మూడోసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. రావులపల్లిలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. మండలంలోని పిల్లిగుండ్ల కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఉప సర్పంచ్ నాగయ్య, రావులపల్లి కాంగ్రెస్ నాయకులు రాజేందర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, విజేందర్‌రెడ్డి, పెద్దాపూర్‌కు చెందిన సుధాకర్‌రెడ్డి, మల్లారెడ్డి, కొంషెట్‌పల్లికి చెందిన మైనార్టీ నాయకులు ఖలీల్, ఖాజాతో పాటు 30 మంది ఎమ్మెల్యే ఆనంద్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అంతకు మందు గ్రామాల్లో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబురాల్లో బతుకమ్మ పాటలు పాడుతూ మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు శేఖర్, ఉమారాణి గోపాల్‌రెడ్డి, సాలీబాయి, ఎంపీటీసీ రవీందర్, ఎంపీపీ లలితారమేశ్, జడ్పీటీసీ మధుకర్, వైస్ మోహన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు మల్లేశం, పీఏసీఎస్ డైరెక్టర్ యాదయ్య, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు అశోక్, యూత్ అధ్యక్షుడు మధుకర్, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

తండాలను పంచాయతీలుగా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే

ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్‌లో గుర్తింపు

గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే ఆనంద్

దేవర్‌ఫస్లవాద్ గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కాంగ్రెస్ మోసపూరిత

హామీలను నమ్మొద్దు

ఇంటింటికీ బీఆర్ఎస్ ప్రచారం

సంక్షేమ పథకాలు వివరిస్తున్న పార్టీ నేతలు, కార్యకర్తలు

దౌల్తాబాద్, అక్టోబర్ 21: బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే పేదలైన మహిళలకు సౌభాగ్యలక్ష్మి పేరుతో ప్రతినెలా రూ.3000 నగదును అందించనున్నట్లు బీఆర్ఎస్ నాయకులు నారాయణ, మంజూలాల్‌నాయక్, పాండునాయక్, సోమయ్య, రాంరెడ్డి, ప్రజలకు సూచించారు. శనివారం దేవర్‌ఫస్లవాద్ ఉమ్మడి గ్రామ పంచాయతీలో బీఆర్ఎస్ ఇంటింటికీ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ మోసపూరిత 6 హామీలతో ప్రజలను మోసం చేసేందుకు కుట్రపన్నుతున్నదని ఎద్దేవా చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డికి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణలోని అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, వార్డుమెంబర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధికే ఓటేయ్యండి..

కొడంగల్, అక్టోబర్ 21: అభివృద్ధిని సాధిస్తున్న ప్రభుత్వాన్ని గెలిపించుకున్నప్పుడే ప్రజలకు అన్నింటా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని బీఆర్ఎస్ నాయకులు శనివారం మండల పరిధిలో ఇంటింటికీ ప్రచారం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళుతూ బీఆర్ఎస్ పార్టీకి ఓటేయ్యాలని కోరుతున్నారు. ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి కొడంగల్ రూపు రేఖలు మార్చినట్లు తెలిపారు. కొడంగల్ ప్రగతిని దృష్టిలో పెట్టుకొని ఓటేయ్యాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ గతంలో 60 సంవత్సరాలు అధికారంలో ఉండి, ఎటువంటి అభివృద్ధి చేపట్టలేదని, 9 సంవత్సరాల్లో సీఎం కేసీఆర్‌తో అభివృద్ధి సాధ్యపడిందని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో అన్ని వర్గాల, పేద ప్రజల అభ్యున్నతికి తోడ్పడే మేనిఫెస్టోను అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల పరిధిలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రావులపల్లిలో బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

బొంరాస్‌పేట, అక్టోబర్ 21 : బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు సాధ్యమని వైస్ ఎంపీపీ శ్రావణ్‌గౌడ్, పార్టీ మండల యూత్ అధ్యక్షుడు మహేందర్ అన్నారు. శనివారం బొంరాస్‌పేట మండల కేంద్రంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి మద్దతుగా పార్టీ నాయకులు ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వారు వివరించారు. ఎన్నికల సమయంలోనే వచ్చే కాంగ్రెస్ నాయకుల మాటలను నమ్మరాదన్నారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు ఖాజా మైనుద్దీన్, ఉప సర్పంచ్ అంజిలయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లచ్చప్ప, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు సలాం, పార్టీ నాయకులు రామకృష్ణ యాదవ్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి కృషి చేస్తా

పార్టీ, ఎమ్మెల్యేపై అభిమానంతో ఆడియో చిత్రీకరణ .. ఆవిష్కరించిన ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

ఆడియోను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

కొడంగల్, అక్టోబర్ 21: బీఆర్ఎస్ పార్టీతో పాటు ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిపై ఉన్న అభిమానంతో పట్టణానికి చెందిన యువకుడు ఏర్పుల మోహన్ ఎన్నికల ప్రచారానికి సంబంధించి ఎమ్మెల్యేపై ఆడియోను రూపొందించాడు. శుక్రవారం రాత్రి పట్టణంలోని మంజునాథ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రమేశ్‌బాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో ఆడియో ఆవిష్కరణ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఎమ్మెల్యేకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాభిమానానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రజల ఆశీర్వాదాలు ఉన్నంత వరకు మీ మధ్య ఉండి ప్రజా సంక్షేమానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పార్టీపై ఉన్న అభిమానంతో చిత్రీకరించిన ఆడియోకు ఏర్పుల మోహన్‌ను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందిస్తూ.. ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, పర్సాపూర్ సర్పంచ్ సయ్యద్ అంజద్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు రమేశ్‌బాబుతో పాటు బీఆర్ఎస్ నాయకులు సాయిలు, అరుణ్‌కుమార్, నరేశ్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో పేదలకు లబ్ధి

ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్ సతీమణి సబిత

మున్నూరు సోమారంలో బీఆర్ఎస్ ప్రచారం

ధారూరు, అక్టోబర్ 21 : బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన పథకాలతో ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరుతున్నదని ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ సతీమణి సబిత తెలిపారు. శనివారం ధారూరు మండల పరిధిలోని మున్నూరు సోమారం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా వికారాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్‌కు మద్దతుగా వారి సతీమణి సబితాఆనంద్ గడపగడపకూ తిరుగుతూ ప్రచారం చేశారు.వికారాబాద్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్‌కు మద్దతుగా వారి సతీమణి డాక్టర్ సబితాఆనంద్‌కు మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సబితా ఆనంద్ మాట్లాడుతూ వికారాబాద్ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి మెతుకు ఆనంద్ ఎంతో కృషి చేశారన్నారు. ఎమ్మెల్యే ఆనంద్‌ను ఆశీర్వదించి, భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ధారూరు జడ్పీటీసీ సుజాత వేణుగోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఉమాపార్వతీ రాజునాయక్, యువజన విభాగం మండల అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు నర్సింహులు, నాయకులు రాములు, బిచ్చన్న, అనంతయ్య, సుధాకర్‌గౌడ్, అంజయ్య, మహేశ్, అనిల్‌కుమార్, రాజు, నర్సింహులు, యువకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

ఇంటింటికీ ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనంద్ సతీమణి సబిత

ఊరూరా ఎన్నికల ప్రచారం

ధారూరు, అక్టోబర్ 21: మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం జోరుగా బీఆర్ఎస్ పార్టీ ధారూరు మండల నాయకులు నిర్వహించారు. శనివారం ధారూరు మండల పరిధిలోని నాగుసాన్‌పల్లి, తరిగోపుల, మైలారం, దోర్నాల్ గ్రామాల్లో పార్టీ మండల నాయకులు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోలో ఉన్న పథకాలపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికారాబాద్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి మెతుకు ఆనంద్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకుందామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రాజునాయక్, ప్రధాన కార్యదర్శి కావలి అంజయ్య, వైస్ ఎంపీపీ విజయ్‌కుమార్, రైతు బంధు సమితి అధ్యక్షుడు వెంకటయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్‌కుమార్, నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, బాలునాయక్, రాజేందర్‌రెడ్డి, యాదయ్య, వెంకటయ్య, దేవేందర్, వెంకటయ్య, వెంకట్ రాంరెడ్డి, రాజు, బాబయ్య, మల్లేశం, గోపాల్, రాజు, మహిళలు పాల్గొన్నారు.

మైలారంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన పార్టీ మండల నాయకులు